# అంతా పసుపుమయం



- గుంటూరు - విజయవాడల్లో అలంకరణ
- రెండు జిల్లాల నేతలతో నేడు భేటీ
- 'న్యూస్‌టుడే'తో యనమల రామకృష్ణుడు

**గుంటూరు, న్యూస్‌టుడే**

అంతా పసుపుమయం. ఇది ముమ్మాటికీ నిజం కాబోతోందంటున్నారు తెదేపా పొలిట్‌బ్యూరోసభ్యుడు యనమల రామకృష్ణుడు. యువగర్జన సన్నాహక కమిటీ ఛైర్మన్ హోదాలో ఆయన బుధవారం గుంటూరుకు మరోమారు వచ్చారు. బహిరంగసభ ముగిసేవరకు యనమల గుంటూరులోనే బసచేస్తారు. ఏర్పాట్లను పరిశీలిస్తూ అధిష్ఠానానికి, జిల్లా పార్టీకి అనుసంధానకర్తగా వ్యవహరిస్తారు. బుధవారం రాత్రి ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. 'యువగర్జన' గుంటూరుకు ఎంత ప్రాధాన్యం ఉందో విజయవాడకూ అంతే ఉంది. పార్టీ చేసే ఏర్పాట్లతోనే గుంటూరు నగరం పసుపుమయం అవుతుంది. వ్యక్తిగతంగా ఎవరైనా చేసుకునే ఏర్పాట్లు కాకుండానే అని ఆయన చెప్పారు. విజయవాడ నగరంలోనూ భారీస్థాయిలో అలంకరణ ఏర్పాట్లు జరుగుతాయి. గతంలో రైతుసదస్సుకు మించిన అలంకరణ ఉంటుంది. గుంటూరు- విజయవాడ- గన్నవరం వరకు ఎక్కడికక్కడ నాయకులు ఏర్పాట్లు చూసుకుంటారు. అయిదో నెంబరు జాతీయ రహదారికి ఇరువైపులా గుంటూరు- విజయవాడ

మిగతా 9లో